అభివృద్ధిపై విజన్ ఉన్న సీఎం కేసీఆర్



నర్సంపేట రూరల్: ప్రచారంలో చిన్నారిని లాలిస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి



పెద్దికి తిలకం దిద్ది స్వాగతం పలుకుతున్న నాయకులు

- బీఆర్ఎస్ నర్సంపేట అభ్యర్థి, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

నర్సంపేట రూరల్ : తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిపై విజన్ ఉన్న ముఖ్యమంత్రి కేసీఆర్ అని నర్సంపేట బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. నర్సంపేట మండలంలోని జీజీఆర్‌పల్లి, చిన్నగురిజాల, గుంటూరుపల్లి, గురిజాల, రాములు నాయక్‌తండా, మహేశ్వరం గ్రామాల్లో మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాగా, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి మహిళలు బోనాలు, బతుకమ్మలతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి కేసీఆర్ అనుక్షణం కృషి చేస్తున్నాడని, అభివృద్ధిపై ఓ విజన్‌తో ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. ఓట్లు వచ్చినప్పుడు మాత్రమే ప్రతిపక్షాలు ప్రజల్లోకి వచ్చి మాయమాటలు చెబుతున్నాయని, విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం హయంలోనే అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని, మళ్లీ ఆదరిస్తే మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామన్నారు. నర్సంపేట ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశానని, మరింత అభివృద్ధి చేసేలా ఆశీర్వదించాలని కోరారు. పదేళ్ల కాలంలో తాను ప్రజల వెంటే ఉండి వారి కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటూ కుటుంబంలో ఒకడిగా ఉండి సేవలు అందించానన్నారు. ప్రతి గ్రామంలో తాగునీరు, రోడ్లు, డ్రైయినేజీ, వీధి దీపాలతో పాటు చెరువుల అభివృద్ధి చేసి పల్లెలను సస్యశ్యామలం చేశానని వివరించారు. ఆయా ప్రచార కార్యక్రమాల్లో మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, ఎంపీపీ మోతె కళావతి, జెడ్పీటీసీ కోమాండ్ల జయమ్మ, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు మోతె జయపాల్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ఈర్ల నర్సింహారాములు, పద్మనాభ రెడ్డి, గోపాల్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామపార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జ్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



వృద్ధుల వద్ద ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే పెద్ది

ల్యాండ్ పూలింగ్ అంటే నన్ను కట్టేయండి



దామెర : ప్రచారంలో మాట్లాడుతున్న చల్లా ధర్మారెడ్డి



ఆత్మకూరు : నీరుకుళ్లలో ఇంటింటా ప్రచారం నిర్వహిస్తున్న చల్లా జ్యోతి

- బీఆర్ఎస్ పరకాల అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- రైతుల భూములకు నాది భరోసా
- ఓటు వేసి గెలిపించాలని వేడుకోలు

గీసుకొండ : ల్యాండ్ పూలింగ్ అంటూ టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేస్తున్న ప్రచారాన్ని నమ్మొద్దని, అదే జరిగితే తనను గ్రామాల్లో కట్టేయండని పరకాల బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. రైతుల భూములకు తనది భరోసా అంటూ ఆయన హామీ ఇచ్చారు. మంగళవారం మండలంలోని బొడ్డుచింతలపల్లి, వంచనగిరి, శాయంపేట హవేలిలో ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పాలనలో ఎన్నో కష్టాలు, నష్టాలు ఓర్చిన ప్రజలకు వారికి ఓటు వేస్తే మళ్లీ అదే పరిస్థితి వస్తుందన్నారు. తాను ఇప్పటికే నియోజవర్గాన్ని సీఎం కేసీఆర్ దీవెనలతో ఎంతో అభివృద్ధి చేశానని, మరో మారు గెలిపిస్తే యువతకు టెక్స్‌టైల్ పార్కులో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తానన్నారు. రెండు సార్లు ఎమ్మెల్యేగా పరకాల నియోజవర్గానికి తాను ప్రాతినిధ్యం వహించానని, తనకు వ్యతిరేకంగా పోటీ చేసిన వారెవరైనా ఆ తర్వాత నియోజకవర్గంలో కనిపించకుండా పరారయ్యారన్నారు. కాంగ్రెస్ నుంచి పోటీ చేస్తున్న రేవూరి ప్రకాశ్‌రెడ్డికి ఇక్కడ ఏ ఊరు ఎక్కడుందో తెలియదని, రేవూరి నీ ఊరేదని ప్రశ్నించారు. వ్యవసాయానికి నీరు లేక, విద్యుత్ అందక రైతులు రోడ్లపైకి వచ్చేవారని తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏ ఒక్క రోజైనా రైతులు విద్యుత్ లేక సాగునీరు కోసం రోడ్లు ఎక్కడం చూశామా అని ప్రశ్నించారు. జెడ్పీటీసీ పోలీసు ధర్మారావు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వీరగోని రాజ్‌కుమార్, బొడ్డుచింతలపల్లి సర్పంచ్ కేదాసి అనిల్, వంచనగిరి సొసైటీ చైర్మన్ కొల్లూరి రవీందర్, నాయకులు బొమ్మగాని శ్రీను, పోగుల యుగేందర్, కొల్పుల కట్టయ్య, కొండ వెంకన్న, ముంత రాజయ్య, ఎంపీటీసీ కాగిత భిక్షపతి, మాజీ సర్పంచ్ చంద్రమౌళి, అజార్, గోలి రాజయ్య, కొమ్ముల కిషోర్, పిట్టల రాజు, రడం భరత్, సిరిసె శ్రీకాంత్, ప్రమోద్, వీరాటి లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే గొర్రెకుంట, శాయంపేట గ్రామాలకు చెందిన పలువురు యూత్ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు చల్లా ధర్మారెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ బీఆర్ఎస్‌లో చేరారు.

దామెర: ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి వారి సమస్యలను పరిష్కరించిన ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అని పరకాల ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి అన్నారు. ప్రజల కోరిక మేరకు దామెరను నూతన మండలంగా ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. మండలంలోని ఊరుగొండ, దామెర గ్రామాల్లో మంగళవారం ఇంటింటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మారెడ్డి మాట్లాడారు. దామెరను మండల కేంద్రంగా ఏర్పాటు చేసి నూతన తహసీల్దార్ కార్యాలయం నిర్మించుకోవడంతో పాటు ఎంతో అభివృద్ధి చేసుకున్నామని అన్నారు. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ అందించడంతో పాటు రైతుబంధు, రైతుబీమా అందించి రైతుల సంక్షేమానికి పెద్దపీట వేశామని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో టెక్స్‌టైల్ పార్కు ఏర్పాటు చేసి త్వరలో పెద్దఎత్తున ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చర్య తీసుకుంటున్నట్లు చెప్పారు. సౌభాగ్యలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూ. 3,000 నగదు అందిస్తామని, రూ. 400కే గ్యాస్ సిలిండర్ ఇస్తామని చెప్పారు. కాంగ్రెస్, బీజేపీ చేస్తున్న అసత్య ప్రచారాలు నమ్మొద్దని కోరారు. తాను చేసిన అభివృద్ధిని చూసి మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కల్పనకృష్ణమూర్తి, రైతు బంధు కోఆర్డినేటర్ రమణారెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కృపాకర్‌రెడ్డి, ఎంపీపీ శంకర్, వైస్ ఎంపీపీ జాకిర్‌అలీ, మండల అధ్యక్షుడు రాము, పీఏసీఎస్ చైర్మన్ రాజు, సర్పంచ్ సత్యనారాయణరెడ్డి, గ్రామ అధ్యక్షుడు సునీల్‌రెడ్డి, రాజు, ప్రధాన కార్యదర్శులు సతీష్, ప్రసాద్, నాయకులు శంకర్, వీరారెడ్డి, మల్లయ్య, నర్సయ్య పాల్గొన్నారు. అంతకుముందు మహిళలు బతుకమ్మలు, బోనాలు, మంగళహారతులతో చల్లా ధర్మారెడ్డికి స్వాగతం పలికారు. డప్పుచప్పుళ్ల మధ్య కోలాట నృత్యాలతో ప్రచారం హోరెత్తింది.

కాంగ్రెస్, బీజేపీని నమ్మి మోసపోవద్దు

ఆత్మకూరు : కాంగ్రెస్, బీజేపీ నాయకుల మాటలను నమ్మి మోసపోవద్దని పరకాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి సతీమణి చల్లా జ్యోతి అన్నారు. మండలంలోని నీరుకుళ్లలో మంగళవారం ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డిని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తే అందించనున్న సంక్షేమ పథకాలు, హామీలను వివరించారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఎన్నికల సమయంలోనే గ్రామాల్లో కనిపిస్తారని, కానీ ధర్మారెడ్డి నిత్యం ప్రజల మధ్యలో ఉండే ప్రజా మనిషి అని అన్నారు. ఇతర పార్టీల నాయకులు ఎన్ని ప్రలోభాలకు గురి చేసినా వారి మాటలను కొట్టిపడేయాలని కోరారు. సర్పంచ్ బలరాం, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



గీసుకొండ: బొడ్రాయి వద్ద పూజలు చేస్తున్న చల్లా

మైనార్టీలకు అండగా బీఆర్ఎస్

పరకాల : రాష్ట్రంలోని మైనార్టీలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా నిలిచిందని రాష్ట్ర హోం శాఖ మంత్రి మహమూద్‌అలీ అన్నారు. నిస్వార్థంగా నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నిరంతరం శ్రమించారని, మరోసారి ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. పరకాల పట్టణంలోని ఎంఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన మైనార్టీల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ లాంటి భోలా వ్యక్తి చల్లా ధర్మారెడ్డి అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ వస్తేనే తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీలకు మరిన్ని సంక్షేమ పథకాలు అమలు కావడంతో పాటు సమస్యలు కూడా పరిష్కారం అవుతాయన్నారు. తెలంగాణ ప్రజల సంక్షేమ కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచించినట్లే పరకాల నియోజకవర్గ అభివృద్ధి కోసం చల్లా ఆలోచన చేస్తుంటాడని అన్నారు. ధర్మారెడ్డి గెలుపు కోసం మైనార్టీలు అండగా నిలవాలని కోరారు. అనంతరం బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ.. మైనారిటీల జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. మైనార్టీ విద్యార్థుల కోసం చరిత్రలో ఏనాడు లేని విధంగా 206 మైనార్టీ గురుకులాలను ఏర్పాటు చేశారన్నారు. స్కాలర్ షిప్ పథకం కింద ఒక్కో మైనార్టీ విద్యార్థికి రూ.20లక్షలు సాయం అందజేయడం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్, మైనార్టీ జిల్లా, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మరు



వర్ధన్నపేట: అరూరి రమేశ్‌కు తిలకం దిద్ది స్వాగతం పలుకుతున్న మహిళలు



వర్ధన్నపేట: ప్రచారంలో మాట్లాడుతున్న అరూరి రమేశ్

- బీఆర్ఎస్ వర్ధన్నపేట అభ్యర్థి అరూరి

వర్ధన్నపేట : యాభై ఏళ్ల కాంగ్రెస్ పాలనలో చేసిన అభివృద్ధి, ప్రత్యేక రాష్ట్రంలో పదేళ్లలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని ప్రజలు బేరీజు వేసుకుని ఎన్నుకోవాలి.. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు నమ్మి ఆగం కావొద్దని వర్ధన్నపేట బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం మండలంలోని కట్ర్యాల, రామవరం, దివిటిపల్లి, దమ్మన్నపేట, బండౌతపురం, అంబేడ్కర్ నగర్, బొక్కలగూడెం, ల్యాబర్తి, కొత్తపల్లి, ఇల్లంద గ్రామాల్లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లోకి రాగానే మహిళలు మంగళహారతులు, బతుకమ్మలతో, ఆట పాటలు, డప్పుచప్పుళ్లతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అరూరి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కే.ఆర్ నాగరాజు బూటకపు ఎన్‌కౌంటర్లు చేసి పేద కుటుంబాలను బజారున పడేసిన ఘనుడన్నారు. అలాంటి చరిత్ర ఉన్నవాడిని ప్రజలు ఎలా ఎన్నుకుంటారని ప్రశ్నించారు. కేవలం పోలీస్ దురహంకారంతో ఉన్నాడని, ప్రజలు ఆయనను నమ్మే స్థితిలో లేరని ఎద్దేవా చేశారు. పదేళ్ల కాలంలో తాను ప్రజల వెంటే ఉండి వారి కష్ట సుఖాల్లో పాలు పంచుకుంటూ కుటుంబంలో ఒకడిగా ఉండి సేవలు అందించానన్నారు. ప్రతి గ్రామంలో తాగునీరు, రోడ్లు, డ్రైయినేజీ, వీధి దీపాలతో పాటు చెరువుల అభివృద్ధి చేసి పల్లెలను సస్యశ్యామలం చేశానని వివరించారు. గత ప్రభుత్వాల పాలనలో తాగునీరు లేక వ్యవసాయ బావుల వద్దకు వెళ్లి కిలోమీటర్ల మేర నడిచి నీటిని తీసుకువచ్చేవారన్నారు. వ్యవసాయానికి నీరు లేక, విద్యుత్ అందక రైతులు రోడ్లపైకి వచ్చేవారని తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏ ఒక్క రోజైనా రైతులు విద్యుత్ లేక సాగునీరు కోసం రోడ్లు ఎక్కడం చూశామా అని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఇచ్చిన హామీలతో పాటు, ఇవ్వని ఎన్నో సంక్షేమ పథకాలు అందించి దేశంలోనే ఆదర్శంగా నిలిచారని గుర్తు చేశారు. తాను నిత్యం ప్రజాక్షేత్రంలో ఉండి సేవలు అందించానని ఎవరికి ఎలాంటి ద్రోహం చేయలేదన్నారు. వర్ధన్నపేట పట్టణాన్ని తీర్చి దిద్ది రూ.165 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఎక్కడ చూసినా నియోజకవర్గంలో అభివృద్ధి కనబడుతోందన్నారు. ఇంకా చేయాల్సింది ఎంతో ఉందన్నారు. తనను మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపిస్తే రాష్ట్రంలోనే వర్ధన్నపేట నియోజక వర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్ది మొదటి స్థానంలో నిలబెడతానన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో సీఎం కేసీఆర్ హామీ ఇచ్చిన విధంగా అన్ని హామీలు అధికారంలోకి రాగానే అమలు చేస్తారన్నారు. సీఎం కేసీఆర్ మాట తప్పడు, మడమ తిప్పడని గుర్తు చేశారు. ఆయా కార్యక్రమాల్లో డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం భిక్షపతి, ఫాక్స్ చైర్మన్ కమ్మగోని రాజేష్‌ఖన్నా, ఆత్మ చైర్మన్ గుజ్జ గోపాల్‌రావు, పార్టీ మండల అధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి, వైస్ ఎంపీపీ సోమలక్ష్మి సోమయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ కమ్మగోని స్వామిరాయుడు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఐనవోలు: ప్రచారం చేస్తున్న ఎంపీపీ మధుమతి



హసన్‌పర్తి: ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

అరూరి గెలుపునకు ఇంటింటి ప్రచారం

హసన్‌పర్తి : వర్ధన్నపేట నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే అరూరి రమేశ్‌ను గెలిపించాలని మంగళవారం ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. 55వ డివిజన్ సత్యసాయి కాలనీ, బ్యాంక్‌కాలనీల్లో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి అరూరికీ మద్దతు తెలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతల లక్ష్మణ్, రాజయ్య, టీఆర్‌కే రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించండి

ఐనవోలు : పేదలకు సంక్షేమ పథకాలు అందించి తెలంగాణను అభివృద్ధి పథంలో నిలబెడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ప్రజలు ఆదరించాలని ఎంపీపీ మార్నేని మధుమతి అన్నారు. మంగళవారం ఐనవోలులో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఎంపీపీ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి పక్షాల కల్లబొల్లి మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పోలెపల్లి శంకర్ రెడ్డి, మునిగాల సంపత్‌కుమార్, ఉస్మాన్ అలీ, వడిచర్ల శ్రీనివాస్, పల్లకొండ సురేష్, జన్ను కుమారస్వామి, అడ్డగూడి సతీష్, కొత్తూరి మధుకర్, తండ వెంకన్న, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమకారులకు కనీస హక్కులు కల్పించాలి

నర్సంపేట : ప్రత్యేక రాష్ట్ర సాధనలో తొలి, మలిదశ ఉద్యమంలో అనేక పోరాటాలు చేసిన ఉద్యమకారులకు కనీస హక్కులు కల్పించాలని తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు పంజాల వెంకట్‌గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దికాయల రాంబాబు డిమాండ్ చేశారు. ఈ మేరకు నర్సంపేట బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొన్న నాటి ఉద్యమకారులకు సమరయోధులుగా ప్రకటించి ఇప్పటికి పెన్షన్, భూమి, రైలు, బస్సులలో రాయితీలు, ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నారన్నారు. ఇటీవల ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాడిన ఉత్తరాఖండ్ రాష్ట్రంలో ఉద్యమకారులకు కూడా వసతులు కల్పించ బడ్డాయన్నారు. ఇదే స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రంలో సైతం ఉద్యమకారులకు అన్ని సౌకర్యాలు కల్పించి అమలుచేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో భూపతి లక్ష్మీనారాయణ, మొగిలి శ్రీనివాసరావు, మేడి రాంప్రసాద్‌గౌడ్, పంజాల రాజుగౌడ్, షేక్ రహీమొద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



పెద్దికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

సంక్షిప్త సమాచారం

ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక



ఎం.సాంబయ్య



సట్ల రమేశ్

నల్లబెల్లి : మండల ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మిట్టగడపల సాంబయ్య, ప్రధాన కార్యదర్శిగా సట్ల రమేశ్, గౌరవ అధ్యక్షుడిగా తూముల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా చిర్ర రమేశ్, కోశాధికారిగా గంగిశెట్టి నాగభూషణ్‌తో పాటు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

వాల్ పోస్టర్ ఆవిష్కరణ

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండలంలోని లక్నెపల్లి శివారు బాలాజీ ఇంజనీరింగ్ కళాశాలలో ఈనెల 25న పట్టభద్రుల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు బాలాజీ విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఏ. రాజేంద్రప్రసాద్‌రెడ్డి అన్నారు. అనంతరం పట్టభద్రుల వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ వేడుకకు వివిధ కళాశాల నుంచి సుమారు 600మంది విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. మరిన్ని వివరాలకు 90100 63777లో సంప్రదించాలని సూచించారు. ఈకార్యక్రమంలో వీఎస్ హరిహరన్, డాక్టర్ వి.నారాయణ, వివిధ విభాగాధిపతులు తదితరులు పాల్గొన్నారు.

'చల్లా'కు గవిచర్ల ముస్లింల మద్దతు

సంగెం : మండలంలోని గవిచర్ల గ్రామానికి చెందిన ముస్లింలు పరకాల బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డికి తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ తీర్మానం చేసుకున్నట్లు మతపెద్దలు బోలే మియా ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ముస్లిం సభ్యులంతా సమావేశమై 75 కుటుంబాలు ఏకగ్రీవంగా తమ ఓట్లు అన్ని చల్లా ధర్మారెడ్డికే వేస్తామని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సుదర్శన్‌రెడ్డి, గ్రామ అధ్యక్షుడు పత్తిపాక రమేశ్, మాజీ ఎంపీటీసీ దొనికెల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమ ఫలాలు

పర్వతగిరి : సంక్షేమ ఫలాలు అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని కర్ణాటక మాజీ ఎమ్మెల్సీ ధర్మసేన అన్నారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు అనిల్‌రావు, పర్వతగిరి ఎంపీటీసీలు బొట్ల మహేంద్ర, రేవతికుమార్, సీనియర్ నాయకులు రతన్‌రావు, సొసైటీ డైరెక్టర్ గంగాధర్‌రావు, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు గొడుగు భిక్షపతి, మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు సావిత్రి, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు నర్సయ్య, పాల్గొన్నారు.

పర్వతగిరి మండలంలోని రోళ్లకల్ గ్రామానికి చెందిన లూనావత్ మంగ్యానాయక్ మంగళవారం కేఆర్.నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి నాగరాజు కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సమ్మయ్య, వెంకన్న, సమ్మయ్య, నిశాంత్, వెంకటరాజ్యం, ఉప్పలయ్య, లక్ష్మణ్, లూనావత్ లస్కర్, సురేందర్, ధనుంజయ్ పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

వర్ధన్నపేట : ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని డీఆర్‌డీఏ సీసీ గోలి కొమురయ్య, పంచాయతీ కార్యదర్శి రామారావు అన్నారు. మంగళవారం మండలంలోని ఇల్లంద గ్రామంలో మహిళా సంఘాల ప్రతినిధుల ఆధ్వర్యంలో ఓటు హక్కు వినియోగంపై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ప్రత్యేక బ్రోచర్లను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ..ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో 80 ఏళ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగులు ముఖ్యమైన సేవలు అందిస్తున్న ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవచ్చన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద సైతం దివ్యాంగులకు, వృద్ధులకు ప్రత్యేక సౌకర్యాలు ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిందన్నారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే టోల్ ఫ్రీ నంబర్ 1950 లేదా సీ-విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



గీసుకొండ : మండలంలోని ఎలుకుర్తిహవేలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-03 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు మంగళవారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆనాటి గురువులు, విద్యార్థులు కలుకుని తమ చిన్ననాటి అనుభవాలను పంచుకున్నారు.తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను విద్యార్థులు సన్మానించి సందడి చేశారు. ఉపాధ్యాయులు కరుణాకర్, దేవేందరాచారి, భాస్కర్, నరసింహస్వామి, సంపత్‌తో పాటు ఎంపీపీ బీమగాని సౌజన్య, సర్పంచ్ పూంద్రు జయపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేపు సర్వసభ్య సమావేశం

నర్సంపేట రూరల్ : నర్సంపేట మండల పరిషత్ కార్యాలయంలో రేపు(గురువారం) మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10.30గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు సకాలంలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

Form C-1

(As per the judgement dated 25th September, 2018 of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name & Address of Candidate : **RAMESH AROORI**
H.No. 1-1-374, Prashanth Nagar
Opp: NIT Hanamkonda Town & Dist.

Name of Political Party : **BHARAT RASHTRA SAMITHI**

Name of Election : **TELANGANA STATE GENERAL LEGISLATIVE ASSEMBLY ELECTION, 2023**

Name of The Constituency : **107 WARDHANNAPET - (SC) LEGISLATIVE ASSEMBLY CONSTITUENCY**

I, **RAMESH AROORI** a candidate for the above mentioned election, declare for public information the following details about my criminal antecedents :

Sl No.	Pending Cirminal Cases			Details about cases of conviction for Criminal offence	
	Name of Court	Case No. and Status of Case	Section (s) of Acts Concerned and Brief description of offence (S)	Name of Court & Detail(S) of order(S)	Description of offence(s) Punishment imposed
1	III Addl. Judicial First Class Magistrate at Hanamkonda	F.I.R. No.513/2018 of P.S. Subedari, Hanamkonda vide C.C.No. 3122/2018 Appearance of the accused.	Sec. 188 of I.P.C. Violation of Election Code	NIL	NIL

In the case of election to Council of States or election to legislative Council by MLA's mention the election concerned in place of name of constituency.

RAMESH AROORI, A CONTESTING CANDIDATE
BHARAT RASHTRA SAMITHI
107 WARDHANNAPET-(SC) LEGISLATIVE ASSEMBLY CONSTITUENCY